# ప్రజాశక్తి

శనివారం 1 ఫిబ్రవరి 2025 | 5 | అనంతపురం






బైక్‌ర్యాలీలో పాల్గొన్న విద్యార్థిసంఘాల నాయకులు


## 'నారాయణ' యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలి

### ప్రభుత్వం స్పందించకపోతే చలో విజయవాడ విద్యార్థి జేఏసీ నాయకులు

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

ఫీజుల పేరుతో చేస్తున్న దోపిడి అరికట్టాలని, కార్పొరేట్ ప్రయివేట్ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని, మృతి చెందిన నారాయణ కళాశాల విద్యార్థి చరణ్ కుటుంబాన్ని ఆదుకోవాలని, నారాయణ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల జేఏసి నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన శనివారం చేపట్టిన ప్రయివేట్ విద్యా సంస్థల బంద్ విజయవంతం అయింది. బంద్ సందర్భంగా జేఏసి నేతలు నగరంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఓతురు పరమేష్, కుల్లాయిస్వామి, ఎన్ ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి నరేష్, ఏఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృథ్వీ, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, పిఎన్ఐవి రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్ తదితరులు హాజరై మాట్లాడారు. వారం రోజుల క్రితం నారాయణ విద్యా సంస్థలో విద్యార్థి కళాశాల భవనం పైనుంచి ఎక్కి దూకి మరణిస్తే ఇంత వరకు విద్యా సంస్థల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేయలేదన్నారు. ఈ విషయంపై జిల్లా పోలీసు యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరించడం సరికాదన్నారు. మంత్రి నారాయణ కళాశాల కాబట్టే ఇంత వరకు విద్యా సంస్థల యాజమాన్యాలపై కేసు నమోదు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో ఉన్న ఆర్ఐఓ వెంకటరమణనాయక్ కనీసం నారాయణ కళాశాల వైపు కన్నెత్తి చూడకుండా విచారణ జరపకుండా తమ కార్యాలయానికి పరిమితమయ్యాడని ఆరోపించారు. ముడుపులు అందితే చాలు విద్యార్థుల ప్రాణాలు ఎటు పోయినా తమకు పర్వాలేదన్న రీతిలో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు పెద్దపీట వేస్తామని రాష్ట్ర మంత్రులు పత్రికా సమావేశాలలో తెలుపుతున్నప్పటికీ అనంతపురం జిల్లాలో ఒక విద్యార్థి చనిపోతే ఇంత వరకు రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క మంత్రి మాట్లాడలేదన్నారు. మంత్రి నారాయణ కళాశాల కాబట్టే ఎవరూ మాట్లాడడం లేదని వాపోయారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ప్రజల పక్షాన నిలబడుతుందా లేక తమ క్యాబినెట్‌లో ఉన్న మంత్రి ప్రక్షాన నిలబడుతుందో తేల్చుకోవాలన్నారు. జిల్లాలో ఉన్న విద్యా శాఖ అధికారులు విద్యా వ్యవస్థకు సంబంధించి ఏమాత్రం పని చేస్తున్నారో ప్రభుత్వం నిఘా పెట్టకపోవడం విచారకరమన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. విద్యార్థి మృతికి కారణమైన నారాయణ కళాశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ సంఘటన పైన త్వరలో చలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్ధు, నాయకులు సోము, చంద్ర, సాయి, ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ, చందు, మంజు, నాని, సమీర్, సాయి కార్తీక్, ఐక్య విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నిర్మలమ్మా.. ఈసారైనా కరుణించమ్మా..!




**ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి**

కేంద్ర బడ్జెట్‌లో ఈసారైనా వెనుకబడిన ఉమ్మడి అనంతపురం జిల్లాకు ప్రాధాన్యత లభిస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది. 2025-26 బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో శనివారం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. 2024-25కు సంబంధించి సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మొదట ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం ఎన్నికల తరువాత జులైలో తక్కిన బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ఎన్నికల ముందు... తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ వెనుకబడిన అనంతపురం జిల్లాకు కేటాయింపులేవీ లేవనే చెప్పవచ్చు. ఇప్పుడు ప్రవేశపెట్టే పూర్తి స్థాయి బడ్జెట్‌లోనైనా ఉమ్మడి అనంతపురం జిల్లాకు నిధులు కేటాయింపులు జరిగేనా అన్నది చూడాల్సి ఉంది.

◆ నేడు కేంద్ర బడ్జెట్

◆ కేటాయింపులపై ఉమ్మడి జిల్లా వాసుల ఎదురుచూపు

◆ వెనుకబడిన ప్రాంతానికి ప్రాధాన్యత దక్కేనా ..!

**నత్తనడకన సాగుతున్న కేంద్రీయ విశ్వవిద్యాలయం**

విభజన హామీల్లో ఒకటైనా కేంద్రీయ విశ్వవిద్యాలయానికి నిధుల కేటాయింపులు మొక్కుబడిగా ఉంటూ వస్తున్నాయి. దీంతో విశ్వవిద్యాలయం ఏర్పాటు పనులు కూడా నత్తనడకనే సాగుతూ వస్తున్నాయి. 2018లో ఇక్కడ ప్రారంభమయితే ఈ ఏడాదే తరగతి గదులు అక్కడ ప్రారంభమయ్యాయి. మొదటి దశ మాత్రమే పూర్తయింది. ఇంకా రెండు దశల్లో పనులు చేపట్టాల్సి ఉంది. అక్కడ సౌకర్యాలు అరకొరగానే ఉన్నాయి. పూర్తి స్థాయి క్యాంపస్ ఏర్పాటుకు అవసరమైన నిధులు కేటాయించాలని జిల్లావాసులు కోరుతున్నారు.

**శంకుస్థాపన వరకే 'బెల్'**

విభజన హామీల్లో వచ్చిన నాసన్ గతేడాది ప్రారంభమైంది. అక్కడ కూడా ఇంకా పూర్తి స్థాయి పనులు పూర్తవలేదు. పనులైతే నడుస్తున్నాయి. ఇక పక్కనేవున్న బెల్ మాత్రం శంకుస్థాపనకే పరిమితం అయింది. పని ప్రహరీ నిర్మాణం వద్దనే ఆగింది. ఈసారైనా వాటి వేగవంతం చేసే చర్యలు తీసుకుంటారో లేదో చూడాల్సి ఉంది.

**వెనుకబడిన ప్రాంతాలాకు ప్యాకేజీ ?**

రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాకు ప్రత్యేక ప్యాకేజీ కింద ఇస్తామన్న నిధులు ఆగిపోయాయి. బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీని జిల్లాకు కేటాయించాలని జిల్లావాసులు చాలాకాలంగా కోరుతున్నారు. బిజెపి కూడా వెనుకబడిన రాయలసీమ అభివృద్ధి పేరుతో రాయలసీమ డిక్లరేషన్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఈ ప్రాంతానికి నిధుల కోసం ఏ మేరకు ప్రయత్నాలు జరిగాయన్నది నేడు తేలనుంది.అదే విధంగా రైల్వేకి నిధులు కేటాయించాల్సి ఉంది. గుంతకల్లు డివిజన్‌కు ఏటా అన్యాయమే జరుగుతోందన్న విమర్శ ఉంది. అనేక ఏళ్లుగా కొన్ని పనులు పెండింగులోనే ఉంటూ వస్తున్నాయి. వాటికి ఈసారి అయినా మోక్షం కల్పించాలని జిల్లావాసులు కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి కేశవ్

**ప్రజాశక్తి-ఉరవకొండ**



ప్రజల సమస్యలను వింటున్న మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజా సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా కొన్ని సమస్యలపై ఫోన్ ద్వారా ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**ఎంపిఇఒలకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

వ్యవసాయ శాఖలో పని చేస్తున్న ఎంపిఇఒలకు ఉద్యోగ భద్రత కల్పించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రెడ్డి ప్రసాద్ కోరారు. ఈమేరకు ఎంపిఇఒల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇఒల సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి, ఉరవకొండ డివిజన్ అధ్యక్షులు గంగన్న, సభ్యులు బులికొండ తిరుపతయ్య, మోహన్‌నాయక్, రామకృష్ణనాయక్, రామాంజనేయులు, రమేష్, భవాని, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్‌ని తొలగించేందుకు, 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో వస్తున్న అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతివారం షెడ్యూల్ చేసుకుని జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశంలో అనంతపురం రెవెన్యూ డివిజన్‌లోని కూడేరు, బుక్కరాయసముద్రం, నార్పల మండలాలకు చెందిన 5 కేసులకు సంబంధించి విచారించారు. రెండు కేసులను ఆమోదించారు, మరో రెండు కేసులను తిరస్కరించి, ఒక కేసుకు సంబంధించి పున్ణ పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ, డిఆర్ఒ ఎ.మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, కూడేరు, బుక్కరాయసముద్రం, నార్పల తహశీల్దార్లు మహబూబ్ బాషా, పుణ్యవతి, అరుణకుమారి, కలెక్టరేట్ ఈ సెక్షన్ సిబ్బంది హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్ కుటుంబానికి రూ.20లక్షలు ఇవ్వాలి : సిపిఎం

**ప్రజాశక్తి-రాయదుర్గం**

డి.హీరేహాల్ మండలం సోమలాపురం గ్రామంలో రైల్వేస్టేషన్ వద్ద శుక్రవారం జరిగిన ప్రమాదంలో మృతిచెందిన టిప్పర్ డ్రైవర్ సైపుల్లా కుటుంబానికి రూ.20లక్షల పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ నాయకులతో కలిసి రాయదుర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని డ్రైవర్ సైపుల్లా మృతదేహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన దుర్ఘటన చాలా బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి సిపిఎం ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తోందన్నారు. అదేవిధంగా ప్రమాదంలో మృతిచెందిన డ్రైవర్ కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.20లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, ప్రాంతీయ కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజు, బాబు, రమేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు : ఆర్‌డిఒ

**ప్రజాశక్తి-కుందుర్పి**

ఇంటి నిర్మాణాలకు కాకుండా వ్యాపారపరంగా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని ఆర్‌డిఒ వసంత్‌కుమార్ హెచ్చరించారు. శుక్రవారం కుందుర్పి మండలంలో పర్యటించిన ఆర్‌డిఒ విలేకరులతో మాట్లాడుతూ సమీప గ్రామాల్లోని ప్రజలు ఎవరైన తమ వ్యక్తిగత, ఇళ్ల నిర్మాణాలకు అవసరం ఉంటే ఇసుకను ఉచితంగా తోలుకోవచ్చన్నారు. అలాకాకుండా కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కరిగానపల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని భూ రీసర్వే ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ తిప్పేస్వామి, ఆర్ఐ, విఆర్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ల ద్వారా రూ.886కోట్ల రుణాలు

**ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం**

ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలోని పేదలను ఆదుకునేందుకు వివిధ కార్పొరేషన్‌లకు రూ.886 కోట్లు విడుదల చేసి అభివృద్ధికి నాంది పలికారని కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నీలాస్వామి అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదిక వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలను ఆదుకునేందుకు బిసి కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించేందుకు నిధులు విడుదల చేసిందన్నారు. ఇందుకు సిఎంతోపాటు డిప్యూటీ పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో తాలూకా కురువ సంఘం అధ్యక్షులు నాగరాజు, మండల మాజీ కన్వీనర్ వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# 'ర్యాపిడో'ని తరిమేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రకుమార్

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

ఆటో కార్మికుల ఉపాధికి గండి కొట్టి వారి జీవితాలను దర్భరం చేస్తున్న రాపిడో సర్వీసులను తరిమేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్, నగర ఉపాధ్యక్షులు వి.రామిరెడ్డి పిలుపునిచ్చారు. సిఐటియు భగత్‌సింగ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం రుద్రంపేట బైపాస్ నుంచి ఆటో కార్మికులు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాపిడో సర్వీసులు రావడంతో ఏళ్ల తరబడి ఆటోరంగంపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులకు ఉపాధి దెబ్బతింటోందన్నారు. డిగ్రీ, పీజీలు చదివి ఉద్యోగాలు రాక ఆటోరంగంపై దాదాపు 20 వేల మంది ఆటో కార్మికులు ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ఈనేపథ్యంలో ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేట్ విధానాల్లో భాగంగా ర్యాపిడో ఆరంభమైందన్నారు. అనంతపురంలో ర్యాపిడో సర్వీస్ వచ్చినప్పటి నుంచి ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. కనీసం అద్దె ఆటోలు, ఫైనాన్స్‌లు కట్టుకోలేని దుస్థితికి చేరుకున్నారన్నారు. సిఎం చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నపుడు ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని, తమ ప్రభుత్వం వస్తే వాహన మిత్ర పేరుతో రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం బాధాకమరన్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఈనెల 3వతేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజా, ట్రెజరర్ సురేంద్ర, రావి మలింగారెడ్డి, గోపాల్, ఆవాజ్ నగర కార్యదర్శి వలి, మసూద్, ప్రకాష్, వెంకటేష్, బుల్లి రాజు, జీవా, ఆటో యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆజాం, ఆది, ఇర్ఫాన్, లతీఫ్, గౌస్, మున్సిపల్ యూనియన్ నగర కార్యదర్శి తిరుమలేశు తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న సిఐటియు నాయకులు, ఆటో కార్మికులు

## 5న 'అనంత హార్టికల్చర్ కాంక్లేవ్'

### కలెక్టర్ వి.వినోద్‌కుమార్



కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వి.వినోద్‌కుమార్

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

ఫిబ్రవరి 5వ తేదీన 'అనంత హార్టికల్చర్ కాంక్లేవ్" కార్యక్రమం నిర్వహించేందుకు అన్నివిధాల సిద్ధం కావాలని కలెక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీన అనంత హార్టికల్చర్ కాంక్లేవ్ కార్యక్రమాన్ని నగరంలోని బళ్లారి రోడ్‌లోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, అగ్రికల్చర్ అండ్ కోపరేటివ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్ హాజరవుతున్నారని తెలిపారు. విఐపిల కోసం నగరంలోని మాసినేని, అలెగ్జాండర్, తదితర హోటల్స్‌లలో వసతి ఏర్పాటు, ముఖ్య అతిథులకు అవసరమైన వాహనాల ఏర్పాటు చేయాలన్నారు. ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో స్టాల్స్ ఏర్పాటు కోసం విలేజ్ హార్టికల్చర్ అధికారులను నియమించాలన్నారు. ఫంక్షన్ హాల్ లో విఐపిలు, అధికారులు, ఎవరెవరు ఎక్కడెక్కడ కూర్చుంటారు అనేది చూసుకోవాలని, కార్యక్రమంలో పాల్గొనే వారికోసం ఐడి కార్డులు సిద్ధం చేయాలన్నారు. ఏఏ క్యాటగిరీలలో అవార్డులు ఇస్తున్నామనేది ఫైనలైజ్ చేయాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓ కేశవ నాయుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, ఢిల్లీ నుంచి ఈవెంట్ ఆర్గనైజర్ సోబిక్ గోస్వామి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, ఎపిడి ఫిరోజ్ ఖాన్, డిటిసి వీర్రాజు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, మార్కెటింగ్ ఎడి సత్యనారాయణ చౌదరి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## 'ఫీజుపోరు'ను జయప్రదం చేయండి

### వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి

**ప్రజాశక్తి-అనంతపురం**




పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

విద్యార్థులు ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5వతేదీన నిర్వహించనున్న ఫీజుపోరు నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఇందుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిది మాసాలుగా విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో ప్రయివేటు విద్యాసంస్థలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకొస్తున్నాయన్నారు. కావున వెంటనే ఫీజు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5వతేదీన నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ కళాశాల నుంచి సప్తగిరి సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున విద్యార్థులు, తల్లిదండ్రులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీదేవి, నగర అధ్యక్షులు సోమశేఖర్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు సాకే చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి అలమూరు శ్రీనివాస్‌రెడ్డి, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకుల ఎస్టీ అంశాన్ని కేంద్రానికి నివేదించండి

### సిఎస్‌ను కోరిన విప్ కాలవ

**ప్రజాశక్తి-రాయదుర్గం**



సిఎస్‌కు వినతిపత్రం అందజేస్తున్న విప్ కాలవ శ్రీనివాసులు

వాల్మీకి, బోయల చిరుకాల వాంఛ అయిన ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై సాధ్యమైనంత త్వరగా కేంద్రానికి సానుకూల నివేదిక పంపాలని విప్ కాలవ శ్రీనివాసులు కోరారు. ఈమేరకు శుక్రవారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌ను కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా వాల్మీకి, బోయలు ఎస్టీ సాధన కోసం అనేక పోరాటాలు చేస్తున్నారన్నారు. న్యాయమైన బోయల కోర్కెను తీర్చడానికి చంద్రబాబు చిత్తశుద్ధితో ప్రయత్నించారన్నారు. ఇందులో భాగంగా 2017 డిసెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ద్వారా తీర్మానం చేయించి కేంద్రానికి పంపారని గుర్తుచేశారు. తర్వాత కేంద్రం కొన్ని వివరాలను కోరగా, వాటికి సమాధామివ్వాల్సిన జగన్ ప్రభుత్వం అనవసరంగా ప్రాంతీయ విభేదాలను సృష్టించి కేవలం రాయలసీమ జిల్లాల వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తిస్తే సరిపోతుందని ఒక తప్పుడు నివేదికను కేంద్రానికి పంపి సమస్యను మరింత జఠిలం చేసిందన్నారు. కావున సాధ్యమైనంత త్వరగా సమాధానం పంపడంతోపాటు సదరు విషయాన్ని జాతీయ ఎస్టీ కమిషనుకు కూడా నివేదించాలని విన్నవించారు.

## నిధులను ప్రజాప్రయోజనాలకు వినియోగించాలి

### ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



మాట్లాడుతున్న ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

**ప్రజాశక్తి-అనంతపురం రూరల్**

ఎంపితోపాటు ఉపాధి హామీ నిధులను ప్రజలకు ప్రయోజనం కలిగేలా వినియోగించాలని ఎంపి అంబికా లక్ష్మీనారాయణ కోరారు. శుక్రవారం అనంతపురంలోని పెన్నార్‌భవన్‌లో ఉన్న జిల్లా ప్రణాళిక కార్యాలయంలో ఎపి ల్యాడ్స్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి నిధులతోపాటు ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలన్నారు. అనవసర పనులను తొలగించి, అత్యవసర అభివృద్ధి ప్రాజెక్టుల పనులు చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నందున, పనులను సమర్ధవంతంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రారంభోత్సవ కార్యక్రమాలకు ప్రొటోకాల్ పాటిస్తూ సంబంధిత ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక అధికారి అశోక్‌కుమార్, పంచాయతీ రాజ్, నీటి సరఫరా, మున్సిపల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మోటార్ల చోరీపై రైతుల ఫిర్యాదు


**గుత్తి :** మండలంలో ఇటీవల జరుగుతున్న వ్యవసాయ పంపుసెట్ల మోటార్ల చోరీపై సిఐ బి.వెంకటేశ్వర్లకు మండలంలోని రైతులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనగాని దొడ్డి, పెద్దొడ్డి, బ్రాహ్మణపల్లి, పి. ఎర్రగుడి గ్రామాల్లో 20 వ్యవసాయ మోటార్లను దొంగలు చోరీ చేశారని రైతులు వాపోయారు. మోటార్లు లేకపోవడంతో పంటలు సాగు చేసుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులను పట్టుకుని చోరీలను అరికట్టాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలోని రైతులు హరి, శ్రీనివాస్‌రెడ్డి, పరమేష్, రాజు, లాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# మెదడులో కణితి

## 5 గంటలు శ్రమించి తీసిన కిమ్స్ సవీరా వైద్యులు

**ప్రజాశక్తి-అనంతపురం**

మెదడులో ఏకంగా నిమ్మకాయ పరిమాణంలో '5 సెంటీమీటర్లకు)పైగా ఉన్న కణితితో ఇబ్బంది పడుతున్న ఓ మహిళకు అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆసుపత్రి వైద్యులు శస్త్రచికిత్స చేసి ఊరట కల్పించారు. ఈమేరకు శుక్రవారం స్థానిక సవేరా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శస్త్రచికిత్సకు సంబంధించిన వివరాలను కన్సల్టెంట్ న్యూరోసర్జన్లు డాక్టర్ అనిల్, డాక్టర్ మురళి వెల్లడించారు. వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందులకు చెందిన 58 ఏళ్ల ఆదినారాయణమ్మ మెదడు ముందుభాగంలో అత్యంత సంక్లిష్టమైన ప్రదేశంలో 5 సెంటీమీటర్ల కణితి ఉండేది. దీంతో ఏడాది నుంచి తీవ్రంగా బాధపడుతోంది. ఈనేపథ్యంలో తలనొప్పి ఎక్కువగా రావడంతోపాటు తల తిరగడం, అడుగులు సరిగా పడకపోవడం లాంటి ఇబ్బందులు ఉన్నాయి. ఆయ సమస్యలతో వచ్చి బాధితురాలికి పరీక్షలు చేసి ప్రత్యేకమైన న్యూరో ఐసీయూ, అత్యాధునిక న్యూరోసర్జరీ పరికరాలతో దాదాపు 5 గంటలపాటు శ్రమించి విజయవంతంగా శస్త్రచికిత్స ద్వారా కణితిని తొలగించినట్లు తెలిపారు. ఇంత సంక్లిష్ట ప్రదేశంలో ఉండగా దాన్ని తీయడం అనంతపురం జిల్లాలో ఇదే మొదటిసారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిఒఒ సిద్ధారెడ్డి, గిరిధర్, రఘు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



శస్త్రచికిత్స వివరాలను వెల్లడిస్తున్న వైద్యులు

# బూటకపు హామీలకు కేరాఫ్ చంద్రబాబు

**మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**

**ప్రజాశక్తి-ఉరవకొండ**

ఎన్నికల ముందు అబద్ధపు హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత విస్మరించేందుకు కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి విమర్శించారు. శుక్రవారం ఉరవకొండలోని వైసిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. హామీ ఇచ్చేటప్పుడు తెలియదా రాష్ట్ర పరిస్థితి..? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అవినీతి తీవ్రరూపం దాల్చిందన్నారు. మద్యం, ఇసుక, జూద గ్రహాలు, బార్ల పేరుతో ప్రజలను విచ్చలవిడిగా దోచుకుంటున్నారని ఆరోపించారు. వీటి నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి వైసిపి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని వాపోయారు. ఇందులో భాగమే మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై కేసుల నమోదు అన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



అతిథిని సన్మానిస్తున్న పివికెకె సిబ్బంది

# 'పివికెకె'లో సెమినార్

**అనంతపురం :** స్థానిక రుద్రంపేటలో ఉన్న పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో 'మెమరీ మెటీరియల్స్ ఫర్ ఇన్ఫర్మేషన్ స్టోరేజ్, కెరీర్ అపార్చునిటీస్ థ్రూ గేట్" అనే అంశం పై నిపుణుల ద్వారా అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా ఏకంగా బెంగళూరు నుంచి వచ్చిన రీసెర్చ్ సైంటిస్టు రమేష్ కరుపన్నన్ గేట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు మెమొరీ మెటీరియల్స్ ఎలా ఉపయోగపడతాయి.. వాటి ఉపయోగాలు, పరిశ్రమల్లో వాటి పాత్రపై విశ్లేషణాత్మకంగా వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ పల్లె కిషోర్, కోశాధికారి పల్లె సింధూర, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు తమ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్‌బాబు, కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగాధిపతి దిలీప్ వెంకటకుమార్, ధరణి, కన్వీనర్ వీణ, కెరీర్ గైడెన్స్ కన్వీనర్ వహీదా, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

**రాయదుర్గం :** ప్రతి ఒక్కరూ పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే రోగాల నుంచి రక్షణ పొందవచ్చని శాంతినగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆజార్‌ఖాన్, ఆరోగ్య విద్య బోధకులు లక్ష్మీనారాయణ, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ సూచించారు. స్వచ్ఛ రాయదుర్గం, స్వస్థ రాయదుర్గంలో భాగంగా శుక్రవారం పార్వతీనగర్ పరిధిలోని 1వ సచివాలయంలో ఫ్రైడే డ్రైడే ఆవశ్యకత, భేటీ బచావో, భేటీ పడావోపై వివరించారు. అనంతరం ఇంటింటి సర్వేలో భాగంగా దోమ లార్వా ఉన్న నీటిను గుర్తించి పారబోయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారానికోసారి డ్రై డే పాటించాలని, నీటిపాత్రలు, తొట్టెలను శుభ్రం చేసి ఆరబెట్టుకోవాలని సూచించారు. తర్వాత బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మీనరసమ్మ, శాంతకుమారి, శానిటేషన్ సెక్రటరీ మోహన్‌బాబు, హెల్త్ సెక్రటరీలు పవిత్ర, విజయలక్ష్మి, సరళాబాయి, నాగమణి, మహిళా పోలీస్ తేజస్విని, ఆషాలు ఉమ, ఈశ్వరమ్మ, మారెక్క, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





వినతిపత్రం అందజేస్తున్న వికలాంగులు

## ఉద్యోగిని వేధిస్తున్న అధికారిపై చర్యలు తీసుకోవాలి

**అనంతపురం :** హిందూపురం మున్సిపాలిటీలో దివ్యాంగ ఉద్యోగిని వేధిస్తున్న అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని దివ్యాంగ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం అనంతపురంలోని పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. హిందూపురం మున్సిపాలిటీలో అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న దివ్యాంగ ఉద్యోగి శంకర్‌ను వైకల్యం పేరుతో మానసికంగా వేధిస్తున్న ఇన్‌ఛార్జి మున్సిపల్ ఇంజినీర్ బాలసుబ్రమణ్యంను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షఫీ, జిల్లా అధ్యక్షులు సాకే ఆంజనేయులు, ఉమ్మడి జిల్లాల కోఆర్డినేటర్ హరినాథ్‌రెడ్డి, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రసూల్, రాజేష్, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

**ప్రజాశక్తి-గుత్తి**

నారాయణ విద్యాసంస్థల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. మండల వ్యాప్తంగా జూనియర్ కళాశాలలో స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్ మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలకు తొత్తుగా పనిచేస్తున్న జిల్లా ఆర్ఐఓ ను సస్పెండ్ చేయాలన్నారు. నారాయణను మంత్రివర్గం నుంచి తొలగించాలన్నారు.అనంతపురంలో వారం క్రితం నారాయణ కళాశాల విద్యార్థి భవనం పైనుంచి ఎక్కి దూకి మరణిస్తే ఇంతవరకు యాజమాన్యాల పైన కేసులు నమోదు చేయలేదన్నారు. యాజమాన్యం విద్యార్థి మరణించి వారం గడుస్తూ ఉన్నా నేటి వరకూ జిల్లాలో ఉన్న పోలీస్ యంత్రాంగం నారాయణ కళాశాల యాజమాన్యాల పైన కేసులు నమోదు చేయకుండా ఉండడం వెనుక అంతర్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మంత్రి నారాయణ కళాశాల కాబట్టే ఇంతవరకు విద్యాసంస్థల యాజమాన్యాల పైన కేసు నమోదు చేయలేదని మండిపడ్డారు. మంత్రి నారాయణకు అనుగుణంగా జిల్లా ఆర్ఐఓ వెంకటరమణ నాయక్ వ్యవహరిస్తున్నారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పడిన తర్వాత విద్యార్థులకు పెద్దపీట వేస్తామని రాష్ట్ర మంత్రులు పత్రికా సమావేశాలలో తెలుపుతున్నప్పటికి జిల్లాలో ఒక విద్యార్థి చనిపోయిన ఇంతవరకు రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క మంత్రి కూడా మాట్లాడకుండా ఉండడం వెనుక మంత్రి నారాయణ కళాశాల కాబట్టే ఎవరూ కూడా ఈ ఘటనకు సంబంధించి మాట్లాడడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు సి.రమేష్, నాయకులు మోహన్‌నాయక్, చరణ్‌యాదవ్, నరేష్, నవీన్‌యాదవ్, జిలాన్‌బాషా, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గంలో విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

**రాయదుర్గం :** నారాయణ కళాశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఇందులో భాగంగా విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలలను మూసి వేయించారు. వినాయక కూడలిలో నిరసన ప్రదర్శన, రాస్తారోకో చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విద్యార్థి సంఘాల నాయకులను అదుపులో తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ, ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు, ఎన్ఎస్‌యుఐ జిల్లా నాయకులు అనిల్‌కుమార్, వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఉరవకొండ :** నారాయణ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ ఉరవకొండలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు నందు, హరుణ్‌రషీద్ మాట్లాడుతూ జిల్లాకేంద్రంలోని నారాయణ కళాశాల లో కళాశాల యాజమాన్యం ఒత్తిడికి తట్టుకోలేక ఓ విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. వెంటనే నారాయణ కళాశాలను యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి మంత్రి నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు రాజేష్, సిద్ధు, నాయకులు కార్తీక్, హనుమంతు, ఆసీఫ్, తరుణ్, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

**పామిడి :** ఎస్ఎఫ్ఐ, హరిత దివ్యాంగుల సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రయివేటు పాఠశాలలు, కళాశాల బంద్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రమేష్, హరిత దివ్యాంగులసేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు బి.మోహన్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి

**ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్**

నగర శివారులోని నేషనల్ పార్కులో ఉన్న శిల్పారామాన్ని ప్రముఖ పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కోరారు. ఈమేరకు శుక్రవారం నగరంలో క్యాంపు కార్యాలయంలో శిల్పారామం ఎఒ కృష్ణతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా శిల్పారామంలో ఉన్న పరిస్థితులు.. రోజుకు వస్తున్న పర్యాటకులు.. వారికి కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరాతీశారు. వేసవి వస్తున్న నేపథ్యంలో మూడు నెలల పాటు పిల్లలు ఎక్కువగా శిల్పారామం వచ్చే అవకాశం ఉందన్నారు. నగరం చుట్టూ పక్కల ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే ప్రాంతాలు చాలా తక్కువగా ఉన్నాయని, శిల్పారామం వారికి ఖచ్చితంగా నచ్చుతుందన్నారు. అందుకే ఇక్కడ పిల్లలు ఆడుకునే విధంగా, పెద్దల్ని ఆకర్షించే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. తాగునీరు, టాయిలెట్స్ వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు.



శిల్పారామం ఎఒ కృష్ణతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**ఉరుసు ఉత్సవానికి హాజరుకండి**

నగరంలో ఈనెల 3, 4వ తేదీల్లో నిర్వహించనున్న ఉరుసు మహోత్సవానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గహంలో జిల్లా వెంకటశివుడు యాదవ్, జామియా మస్జిద్ ప్రతినిధులు, దర్గా కమిటీ సభ్యులతో కలిసి సయ్యదా మాసూమా బీబీ సాహెబా మరియు సయ్యదా సారాన్ బీబీ సాహెబా ఉరుసు ఉత్సవానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనార్టీ నాయకులు జె.ఎం.బాషా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, దర్గా కమిటీ సభ్యులు ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలపై అవగాహన

**ప్రజాశక్తి-అనంతపురం**

శ్రీవాణి కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అధ్యాపకులు, విద్యార్థులు శుక్రవారం నగరంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి కక్కలపల్లి జాతీయ రహదారి వరకూ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కెహెచ్.వనజ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి గమ్యాలకు సురక్షితంగా చేరాలన్నారు. అంతేగాకుండా రోడ్డు నిబంధనలను పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

**రాయదుర్గం :** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం మోటారు వాహనాల తనిఖీ అధికారి వై.విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో 18ఏళ్లు నిండని వారికి వాహనాలను ఇవ్వరాదన్నారు. అలాగే యువకులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తర్వాతనే వాహనాలను నడపాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను పాటించి రోడ్డు ప్రమాదా నివారణకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో రాయదుర్గం ఎస్ఐ బాలరాజు, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




ర్యాలీ నిర్వహిస్తున్న శ్రీవాణి కళాశాల విద్యార్థులు

**శింగనమల :** ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించడంతోపాటు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్‌సి, బీమాకు సంబంధించిన పత్రాలను కలిగి ఉండాలని సిఐ కౌలుట్లయ్య సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏమైనా అపరాద రుసులు ఉంటే వెంటనే సచివాలయాలకు వెళ్లి కట్టుకోవాలని సూచించారు. ఇకపోతే ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలకు అనుగుణంగానే వాహనాలను నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ చిదంబరప్ప, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కంది కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి-కణేకల్లు**

కంది పంట సాగు చేసిన రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎడిఎ లక్ష్మానాయక్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన కందిపంట కొనుగోలు కేంద్రాన్ని ఎడిఎ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలో 2024 ఖరీఫ్ సీజన్‌లో 3586 హెక్టార్ల కందిపంటను సాగు చేశారన్నారు. అయితే దిగుబడి ఆశాజనకంగా ఉన్నప్పటికీ బహిరంగా మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోవడంతో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కనీస మద్దతు ధర రూ.7550తో కంది పంటను కొనుగోలు చేస్తోందన్నారు. రైతులు ప్రయివేట్ వ్యక్తులు అధిక ధరలు ఇస్తామని చెప్పే మాయమాటలకు మోసపోవద్దన్నారు. కంది పంటను విక్రయించాలనుకునే రైతులు శరత్ ఫోన్..79818 84111, సురేష్ ఫోన్.. 95504 00989 నెంబర్లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఒ శ్రావణ్‌కుమార్, మండల కన్వీనర్ లాలప్ప, ఆనంద్‌రాజ్, నీటిసంఘం అధ్యక్షులు రమేష్, మహబూబ్‌సాబ్, చాంద్‌బాషా, సుదర్శన్, రైస్‌మిల్ చంద్ర, బుషప్ప, గనిగేరి గోపాల్‌రెడ్డి, వన్నారెడ్డి, రైతు సేవా కేంద్ర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు నాయకులు

# హక్కులు, చట్టాలపై అవగాహన అవసరం

**ప్రజాశక్తి-బెలుగుప్ప**

హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ సి.షర్మిల, ఎస్ఐ శివ సూచించారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని సీర్పి గ్రామంలో చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళలు, చిన్న పిల్లలపై అరాచకాలు, వరకట్న వేధింపులు వంటి వాటిపై క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు ఎక్కడైనా, ఎప్పుడైనా అన్యాయానికి గురైతే పోలీసులను ఆశ్రయించాలన్నారు. చట్టాలను ఎవరికి వారు అనుకూలంగా మార్చుకోరాదన్నారు. చట్టాలను ఎవరు దుర్వినియోగం చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సి.షర్మిల,ఎస్ఐ శివ,సబ్ డివిజనల్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్ మరియు వీఆర్వో ఈశ్వర్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ సచివాలయం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తున్న అధికారులు

**బ్రహ్మసముద్రం :** మండల పరిధిలోని వేపులపర్తి గ్రామంలో ఉన్న ఆర్డీటీ పాఠశాలలో పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తహశీల్దార్ సుమతి, ఎంపిడిఒ నందికిశోర్ హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రంగప్ప, మండలం కమిటీ అధ్యక్షులు భీమప్ప, ఆర్ఐ నాగిరెడ్డి, విఆర్ఒ మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, ఎఎస్‌డబ్ల్యూఒ దామోదర్‌రెడ్డి, ఎస్సీ హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, నాయకులు భీమా, వెంకటేశులు, ధనాంజి, పెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల ఎంపిడిఒగా భాస్కర్

**ప్రజాశక్తి-శింగనమల**

మండల కేంద్రంలోని కార్యాలయంలో నూతన ఎంపిడిఒగా భాస్కర్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న నిర్మలకుమారి పదవీ విరమణ పొందారు. దీంతో గుత్తి మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎఒగా పని చేస్తున్న భాస్కర్‌ను ఎంపిపొగా పదోతన్నతిపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రజలు, అధికారులకు వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. మండలంలో అధికారులు ఎవరైనా సక్రమంగా నిర్వర్తించకపోతే విధులు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంపిడిఒ భాస్కర్

**విశ్రాంత ఎంపిడిఒకు సన్మానం**

మండల కేంద్రంలో ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన నిర్మలకుమారిని శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యోగేశ్వరి, టిడిపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సింగిల్‌విండో ప్రెసిడెంట్ బొమ్మన శ్రీరామిరెడ్డి, తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య, ఎఒ అన్వేష్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ వెంకట్రామిరెడ్డి, వెటర్నరీ డాక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎపిఒ శ్రీదేవి, ఎటిఎం వీరనారప్ప, వరకూటి రామాంజనేయులు, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ రుణాలు మంజూరు

**పెద్దపప్పూరు :** మండలానికి బిసి కార్పొరేషన్‌కు సంబంధించి 38 యూనిట్లు మంజూరైనట్లు ఎంపిడిఒ శకుంతలమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

**రాయదుర్గం :** రాయదుర్గం పురపాలక సంఘం పరిధిలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బిసి, ఇబిసి, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, ఆర్యవైశ్య కార్పొరేషన్ల ద్వారా స్వయం ఉపాధి కోసం రుణాలు మంజూరైనట్లు మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు బ్యాంకు ద్వారా సబ్సిడీ రుణాలు పొందేందుకు ఫిబ్రవరి 7వతేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## దోబీఘాట్ల పరిశీలన

**నార్పల :** మండల కేంద్రంలోని పలు దోబీఘాట్లను రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ శుక్రవారం పరిశీలించారు. ఇందులో భాగంగా స్థానిక రజకులను మండలంలోని దోబీఘాట్ల పరిస్థితిపై ఆరాతీశారు. ఈ సందర్భంగా చాలా దోబీఘాట్లు మరమ్మతులకు గురయ్యాయని, నార్పలలో ఉన్న దోబీఘాట్లు అందరికీ సరిపోవడం లేదని వాపోయారు. ఇందుకు ఆయన స్పందిస్తూ ఆయా సమస్యల పరిష్కారానికి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సత్యమయ్య, నార్పల నారాయణప్ప, పెద్ద బయన్న, చిన్న బయన్న, పాపన్న, పెద్దన్న, భక్త ఆంజనేయులు, వెంకటేశు, చంద్రాయుడు, చౌడయ్య, వెంకటనారాయణ, చౌడప్ప, నాగేంద్ర, మల్లికార్జున, అంజలి, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.



దోబీఘాట్‌ను పరిశీలిస్తున్న నాయకులు

## టెన్త్ విద్యార్థులకు మోడల్ పేపర్లు అందజేత

**బ్రహ్మసముద్రం :** మండల పరిధిలోని ఎస్.కోనాపురం, పిల్లలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు యూటిఎఫ్ రూపొందించిన పదో తరగతి పరీక్షల మోడల్ పేపర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ రాబోవు పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలన్న లక్ష్యంతో యుటిఎఫ్ మోడల్ పేపర్‌ను రూపొందించిందన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున, అశోక్‌కుమార్, యటిఎఫ్ నాయకులు ఈశ్వరయ్య, ఓబులేష్, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, గీతావాణి, హేమావతి, రామాంజనేయులు, చంద్రశేఖర్, గోవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పంచాయతీరాజ్ యూనియన్ జిల్లా కన్వీనర్‌గా చంద్రశేఖర్‌రెడ్డి



**బ్రహ్మసముద్రం :** వైసిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఎన్నికల్లో పంచాయతీరాజ్ ఎంపిపిల యూనియన్ జిల్లా కన్వీనర్‌గా బ్రహ్మసముద్రం మండల ఎంపిపి చంద్రశేఖర్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పటిష్టం కోసం మాజీ సిఎం జగన్ ఏర్పాటు చేసిన యూనియన్‌లో తనకు చోటు రావడం సంతోషకరమన్నారు. తమపై నమ్మకం ఉంచి యూనియన్‌లో చోటు కల్పించిన వైసిపి తాలూకా, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడూ ప్రజాసేవలో ముందడుగులో ఉంటూ జిల్లాలోని ఎంపిపిల సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన వారికి సన్మానం

**యల్లనూరు :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన వాసుదేవరరావును శుక్రవారం స్థానిక కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు తహశీల్దార్ శేషారెడ్డి, గుంతకల్లు తహశీల్దార్ రమాదేవి, డిప్యూటీ తహశీల్దార్లు మునీంద్ర, శ్వేతారెడ్డి, ఆర్ఐలు, ఎంపిడిఒ వాసుదేవరరెడ్డి, ఇఒఆర్‌డి మనోహర్, ఎపిఒ షబ్బీర్, విఆర్ఒలు, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే సహకార సంఘం సొసైటీలో విధులు నిర్వహిస్తున్న వాచ్‌మెన్ ఓబులేసు పదవీరమణ పొందారు. ఈ సందర్భంగా సిబ్బంది, సొసైటీ అడిట్ అధికారి శ్రీనివాసులు, సిఇఒ వీరనారప్ప, అకౌంట్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సంగీత, ధ్యాన విభావరి

**నార్పల :** సిద్ధార్థ పిరమిడ్ ధ్యానుల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పిప్పల ప్రసాద్‌రావు సంగీత విభావరి ఆహూతులను అలరించింది. ధ్యానంతోనే మానవుని జీవన విధానంలో మార్పు సాధ్యమని ప్రసాద్‌రావు అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ధ్యానులు, తదితరులు పాల్గొన్నారు.

## రేపు ఉచిత కంటి శిబిరం

**పుట్లూరు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాంతిరాం ఐ ఆసుపత్రి కర్నూలు వారు ఉచిత కంటి ఆపరేషన్ ఏర్పాటు చేయనున్నట్లు లయన్స్ క్లబ్ వారు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా తీసుకెళ్లి ఆపరేషన్ చేయించనున్నట్లు తెలిపారు.

## పిహెచ్‌సి నిర్మాణానికి స్థల వితరణ



తహశీల్దార్ శ్రీనివాసులుకు భూమి పత్రాలను అందజేస్తున్న దాతలు

**కుందుర్పి :** మండలంలోని ఎనుములదొడ్డిలో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నిర్మాణానికి గ్రామానికి చెందిన మల్లికార్జున, తలారి బాధి పల్లప్ప, లక్ష్మీకాంత కలిసి ఎకరా భూమిని వితరణగా అందజేశారు. ఈమేరకు సంబంధిత పత్రాలను తహశీల్దార్ శ్రీనివాసులుకు అందజేశారు. రూ.లక్షలు విలువజేసే భూమిని ప్రజల ఆరోగ్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి ఇవ్వడం గర్వించదగ్గ విషయమని సర్పంచు తనయుడు విజయకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు ప్రసాద్, మాజీ సర్పంచు ప్రభాకర్, డాక్టర్ సోమేశ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన పశు వైద్యశిబిరాలు

**నార్పల :** ఈనెల 20వతేదీ నుంచి మండల వ్యాప్తంగా చేపట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు శుక్రవారం ముగిశాయి. ఇందులో భాగంగా మండలంలోని గంగనపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో పశువులకు టీకాలు, నట్టల నివారణ మందులు తాపినట్లు మండల పశువైద్యులు గోవిందరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవిఒ శ్రీనివాసులు, విఎ శ్రీనివాస్‌నాయుడు, సిబ్బంది సంధ్య, రమణి, ప్రణతి, మహాలక్ష్మి, అరుణ్ జ్యోతి, రామాంజినమ్మ, అంకిత, ప్రవల్లిక, ఓంకుమార్, గంగాధర్, గోపాలామిత్ర రాజారెడ్డి, రామునాయుడు, శివప్రసాద్, జయరాం, కాటమయ్య, నరసప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

## 'పెద్దిరెడ్డి' కుటుంబంపై రాజకీయ కక్ష తగదు

**ఉరవకొండ :** మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు చర్యలకు దిగడం తగదని వైసిపి యువ నాయకులు వై.భీమిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. 2014లో కూడా తెలుగుదేశం ప్రభుత్వం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై లేనిపోని అసత్య ప్రచారాలు చేసి రాజకీయంగా బలపడకుండా ఉండటానికి ప్రయత్నాలు చేసిందన్నారు. అవన్నీ విఫలం కావడంతో తిరిగి ఇప్పుడు అసత్య ప్రచారాలకు పూనుకుందన్నారు. వారి కుటుంబం వ్యక్తిత్వ హననానికి పాల్పడటం తగదన్నారు. తమ ఆస్తులు, భూముల కొనుగోలు విషయాల్లో తప్పులు జరిగి ఉంటే తాము ఏ శిక్షకైనా సిద్ధమని స్వయానా మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్‌రెడ్డి పలుమార్లు చెబుతున్నా వినకుండా అసత్యాలను ప్రచారం చేయడం బాధాకరమన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వారే సమాధానం చెబుతారన్నారు.

## వైసిపి అభివృద్ధే ధ్యేయం

**కుందుర్పి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షులు ఎన్.తిప్పేస్వామి అన్నారు. ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎంపికైన తిప్పేస్వామిని శుక్రవారం మొదటిసారి మండలానికి వచ్చిన సందర్భంగా ఎంపిపి కమల నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు గంగాధర్, విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ లింగప్ప, మాజీ జడ్పిటిసి రాజగోపాల్, మాజీ సర్పంచు తిప్పేస్వామి, వైబి హనుమంతురాయుడు, ఎర్రగుంట హనుమంతురాయుడు, నిజవల్లి బాబు, ఓబుళపతి, అనుమప్ప, నాగరాజు, నాగరాజు, ఓబన్న, తదితరులు పాల్గొన్నారు.